**గౌరవనీయ న్యాయమూర్తి డా.జి.రాధారాణి**

**క్రిమినల్ అప్పీలు నెంబరు.353/2014**

**ఉత్తర్వు:**

ఐపిసి. సెక్షన్లు 448, 354 మరియు 506 క్రింద నేరముల నుండి , ప్రతివాది – నిందితుని నిరపరాధిగా వరంగల్ , ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి , తేది.26-07-2012 ఎస్.సి.నెం.405/2011, లో జారీ చేసిన తీర్పు ను రద్దు చేయవలెనని , రాష్ట్రమునకు ప్రాతినిధ్యం వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రస్తుత క్రిమినల్ అప్పీలును దాఖలు చేసేను.

2. తేదీ.07-08-2009న ఉదయం 2.30 గంటలకు ఫిర్యాదియైన , ఒక బాధితురాలు మహిళ, వయస్సు 35 సం.లు సుబేదారీ పోలీసు స్టేషనుకు వచ్చి , తేది .06-08-2009న రాత్రి 11.30 గంటలకు, నిందితుడు, హనుమకొండ, రామనగర్ బంజారాకాలనీలోని తన ఇంట్లోనికి అక్రమంగా , నేర పూరితంగా ప్రవేశించి , తనపై అత్యాచారం చేసి , తీవ్రపరిణామాలు ఉండునని , బెదిరించినట్లుగా, ప్రతివాది– నిందితునికి వ్యతిరేకంగా, ఫిర్యాదు చేసేననునది , క్లుప్తంగా ప్రాసిక్యూషన్ వారి కేసు . తన భర్త ఐదు సంవత్సరముల క్రిందట చనిపోయినట్లు మరియు ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు , కూలీ పనిచేస్తూ జీవిస్తున్నట్లుగా, ఫిర్యాది తన ఫిర్యాదులో పేర్కొనెను . తేది.06-08-2009న ఎప్పటి లాగే ఆమె కూలీ పని నుండి సాయంత్రం 6.00 గంటలకు ఇంటికి తిరిగివచ్చినది మరియు భోజనం చేసిన తరువాత ఆమె తన పిల్లలతో కలసి రాత్రి 9.00 గంటలకు నిద్రపోయినది. అదే ప్రాంతంలో నివసిస్తున్న నిందితుడు ఆమెపై చెడు దృష్టి కల్గియున్న అతడు , సుమారు 11.00 గంటలకు ఆమె గాఢ నిద్రలో ఉండగా, ఆమె ఇంటిలోనికి ప్రవేశించి, ఆమె ప్రక్కన ఆమె మంచం మీద పడుకొని , తన కోర్కె నెరవేర్చుకోవాలను ఉద్దేశ్యముతో , తన కాలు వేసి , మరియు ఆమె శీలంపై దౌర్జన్యం చేయ ప్రయత్నించెను . ఆమె పెద్దగా అరచి మరియు నిందితుని పట్టుకొన ప్రయత్నించెను. పెనుగులాటలో ఆమె రవిక (బ్లౌస్) చిరిగిపోయేను. ఆమె గట్టిగా కేకలు పెట్టగా, కాలనీ వాసులు మేల్కొని , నిందితుని పట్టుకొని ప్రశ్నించారు . ఎవరికైనా, లేక పోలీసుకు గాని విషయం చెప్పినట్లయితే పరిణామం తీవ్రంగా ఉంటుందని , నిందితుడు ఆమెను బెదిరించి పారిపోయేను. కాలనీ ప్రజలు అతన్ని పట్టుకోవాలని ప్రయత్నించారు కానీ అతను తప్పించుకోగలిగినాడు. పేర్కొన్న ఫిర్యాదు ఆధారంగా ఐ.పి.సి. సెక్షన్లు 448, 354, మరియు 506 క్రింద

క్రైమ్ నెంబరు . 368/2009 రిజిస్ట్రరు చేయబడినది .తేది.10-08-2009 నిందితుడు అదుపులోనికి తీసుకొనబడినాడు మరియు దర్యాప్తు పూర్తిగా చేసిన తదుపరి పైన నేరములపై పోలీసు, అతనిపై చార్జిషీటు నమోదు చేయబడినది . IV అదనపు మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్, వరంగల్, ఫైలు ను తీసుకొని , మరియు, వరంగల్ సెషన్సు కోర్టుకు బద్దునిగా చేసి అదే చట్టం ప్రకారం , పరిష్కరించుట కొరకు , ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్సు జడ్జి , వరంగల్ కు అప్పగించారు. ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్సు జడ్జి , ఐపిసి సెక్షన్లు 448, 354 మరియు 506 క్రింద నేరాలకు సంబంధించి నిందితునిపై అభియోగాలు మోపినారు . నిందితుడు నేరాన్ని అంగీకరించలేదు, మరియు విచారించబడవలెనని కోరినాడు . ప్రాసిక్యూషన్ పి .డబ్ల్యు.1 నుండి 8లను పరీక్షించినారు మరియు .ఇక్స్.పి.1 నుండి పి . 5 వరకు గుర్తించబడినవి . ప్రతివాది నిందితునిచే ఎటువంటి ప్రతివాద సాక్ష్యము ప్రవేశ పెట్టబడలేదు . రికార్డులోని మౌఖిక మరియు సాక్ష్య పత్రముల పరిశీలన మీదట , ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి , అన్ని అంశాల పైనా నిందితులను నిర్ధోషిగా ప్రకటించారు.

3. వివేకవంతులైన ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి , వరంగల్ యొక్క తీర్పు చట్టానికి, సాక్ష్యము యొక్క గట్టిదనానికి కేసులోని సంభావ్యతలకు విరుద్ధమని, నిర్ధోషిగా ప్రకటన వలన రాష్ట్రము ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను. ఐపిసి సెక్షన్లు 448, 354 మరియు 506 క్రింద శిక్షింపతగు నేరములుగా కల్గియున్న భాగమైన అంశములను , ప్రాసిక్యూషన్ ద్వారా నిందితునకు వ్యతిరేకంగా తెలియునట్లు చేస్తారా అనునది వివేకవంతులైన న్యాయమూర్తి చూడవల్సియున్నది ; పి.డబ్ల్యు.యు.ఎస్. 1 నుండి 4, 7 మరియు 8 యొక్క సాక్ష్యములు ఒక దానితో ఒకటి ధ్రువీకరించబడుచున్నవని వివేకవంతులైన న్యాయమూర్తి చూడాలి, వివేకవంతులైన న్యాయమూర్తి , ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను సరైన దృక్పథంతో పరిగణించలేదు. నిందితుని నిర్ధోషులుగా ప్రకటించటానికి, కేటాయించిన కారణములు నిలువ జాలవు, మరియు విచారణ కోర్టు యొక్క తీర్పును రద్దు చేయవలెనని ప్రార్ధించినారు.

4. విద్యావంతుడైన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను వినినాము . ప్రతివాది-నిందితునిపై నోటీసు అందజేయబడింది . కానీ, అతను కోర్టుకు హాజరౌటంలో , అంశాన్ని ఎదుర్కొటంలో విఫలమైనాడు.

5. ప్రస్తుతం, విచారణ కోర్టు యొక్క తీర్పు సమర్ధనీయమైనదేనా , లేక

అందులో జోక్యము చేసుకొను అవసరమున్నదా అనునది పరిశీలించవల్సిన అంశామా?

6. రికార్డును, ప్రాసిక్యూషన్ సాక్షుల సాక్ష్యాధారములను పరిశీలించబడినది . ఫిర్యాది–బాదితురాలు పి.డబ్ల్యు.1 గా పరీక్షించబడినది. సుమారు, రెండు సంవత్సరముల ఏడు నెలల క్రిందట తాను నిద్రించుచుండగా రాత్రి 11.30 గంటలకు, నిందితుడు తన ప్రక్కలో పడుకొన్నట్లు మరియు తన కాలిని మరియు చేతిని తన మీద వేసినట్లు తాను నిద్రలేచి కనుగొన్నట్లు గాను , మరియు తన శీలంపై దౌర్జన్యం చేయ ప్రయత్నించినట్లు , ఆమె తన సాక్ష్యంలో పేర్కొన్నది. ఆమె అతనిని పట్టుకొన్నది , అతను ఆమె పై వస్త్రాన్ని చింపివేసేను . ఆమె పెద్దగా అరచి కేకలు పెట్టెను . ఆమె పొరుగున ఉన్న రామదాస్ మరియు శాంతి వెంటనే ఆమె వద్దకు వచ్చారు . వారు ఆమె ఇంటి నుండి నిందితుడు పారిపోతున్నట్లు చూసినారు . ఇంటిలోపలి నుండి గోళ్లెం వేయనందు వలన నిందితుడు ఇంట్లోకిప్రవేశించాడు . మరియు ఆమె పై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు . ఆ తర్వాత , ఆమె పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు , ఇ.ఎక్స్.పి–1 గా ఉన్న ఆమె ఫిర్యాదును గుర్తించినది . ప్రతి పరీక్షలో, ఆమె ఇ.ఎక్స్.పి.–1 ను తన బావమరిది రాసినట్లు పేర్కొన్నది. రజిత అను ఒక ఆమె ఒక పాన్ షాపు నడుపుతున్నట్లు, మరియు నిందితుడు రాత్రి 9.00గంటలకు పేర్కొన్న పాన్ షాపుకు సిగరెట్లు కొనుక్కొనుటకు వచ్చినట్లు మరియు ఆమెకు , నిందితునకు మధ్య తగాదా జరిగిందని నిందితుడు మరియు ఆమె , మరియు ఆమె సోదరుడు ప్రతీకారంగా నిందితుని కొట్టినట్లు , ఆమెకు చెప్పగా ఆమె తిరస్కరించినది . ఆమె పిల్లల యొక్క వయస్సు అడగగా , ఆమె కూతురు వయస్సు 11 సంవత్సరాలని మరియు తన కొడుకు వయసు 9 సంవత్సరాలని పేర్కొన్నది.

7. పి.డబ్ల్యు–1 యొక్క పోరిగింటి వాడైన , ఎల్. రామదాస్ అను వానిని సంఘటనకు ప్రత్యక్ష సాక్షిగా పేర్కొనబడగా పి .డబ్ల్యు–2గా పరీక్షించబడినాడు . రెండు సంవత్సరముల క్రిందట రాత్రి 11.30 గంటలకు పి.డబ్ల్యు–1 యొక్క ఏడ్పువిని, ఎల్.డబ్ల్యు–3 తిరుపతి (పి.డబ్ల్యు–1 యొక్క బావమర్ధి) మరియు పిడబ్ల్యు–1 యొక్క సోదరుడు, పి.డబ్ల్యు–1 యొక్క ఇంటికి పరుగునపోయినారు మరియు పి .డబ్ల్యు–1 ఇంటి నుండి నిందితుడు పారిపోతున్నట్లు చూసినారు . నిందితుని వారు వెంబడించినారు మరియు పట్టుకోవాలని

ప్రయత్నించారు. ఫిర్యాది, నిందితుడు తనపై అత్యాచారం చేయాలని ఆమె ఇంట్లోకి వచ్చినట్లు వారికి తెలిపినది. ఈ విషయంపై ఫిర్యాదు చేసినది.

తన ప్రతి పరీక్షలో , పిడబ్ల్యు-1 ఇంటికి తన ఇల్లు మూడు ఇల్లు దాటిన తర్వాత ఉన్నదనియు , పి.డబ్ల్యు-1 ఇల్లు పూరిగూడిసె అని , ఒకగది మరియు ఆ ఇంటికి ఒక తలుపు ఉన్నదని , పేర్కొనెను. ఆమెకు 14 సంవత్సరాల లేక 15 సంవత్సరాల ఆడపిల్ల , మరియు 11 సంవత్సరాల మగబిడ్డ ఉన్నారు .పి.డబ్ల్యు-1 పెద్దగా అరిచినట్లు మరియు , ఆమె పిల్లలు మేల్కొనే అవకాశం ఉన్నది . పిడబ్ల్యు-1 ఇంటికి 100 గజాల దూరంలో పాన్ షాప్ ఉందని , నిందితుడు పాన్ కు వచ్చారో లేదో తనకు తెలియదని , మరియు పేర్కొన్న పాన్ షాప్ కు సిగరెట్లు కొనటానికి వచ్చినట్లు మరియు పి .డబ్ల్యు-1 సోదరుడు నిందితునితో పేచీ పెట్టు కున్నట్లు మరియు నిందితునిపై తప్పుడు కేసు పెట్టినట్లు తనకు తెలీదని పేర్కొనెను.

8. పి.డబ్ల్యు-1 సోదరుడైన బానోత్ భూరా , పి.డబ్ల్యు-3గా పరీక్షించబడినాడు . తాను పెదవంగర గ్రామ నివాసినని పేర్కొనెను . పి.డబ్ల్యు-1 అతని సోదరి . ఆమె ఒక వితంతువు. అతను తన గ్రామం నుండి పి .డబ్ల్యు-1 ఇంటికి వెళ్లేను. అతను పి.డబ్ల్యు-1 ఇంటి ముందున్న షెడ్ (పాక) లో నిద్రించెను . రాత్రి 11.00 గంటలకు పి .డబ్ల్యు-1 యొక్క అరుపులు, విని నిద్రలేచి ఆమె వద్దకు పరుగెత్తేను మరియు పి.డబ్ల్యు-1 ఇంటి నుండి నిందితుడు పారిపోతున్నట్లు కనుగొనెను . నిందితుడు ఇంట్లోకి ప్రదేశించినట్లు మరియు తాను అరవగా , అతను పారిపోయెనని పి .డబ్ల్యు-1 అతనికి తెలిపెను . తిరుపతి, రామదాస్ మరియు శాంత , పి.డబ్ల్యు-1 యొక్క అరుపులు విని పి .డబ్ల్యు-1 ఇంటికి పరుగున వచ్చెను. అతను పి.డబ్ల్యు-1 మరియు ఇతరులతో కలిసి , ఉదయం 2.00 గంటలకు పోలీసు స్టేషన్ కు వెళ్లేను మరియు పి.డబ్ల్యు-1 ఫిర్యాదు చేసెను . పి.డబ్ల్యు-1 ఇంటి ముందు భాగం తాను నిద్రించినట్లు , అది వర్షాకాలం ఈ సంఘటన జరిగినట్లు , మరియు అరుపులు విని , తాను మేల్కొన్నట్లు మరియు పి.డబ్ల్యు-1 ఇంటి నుండి నిందితుడు పారిపోతున్నట్లుగా తన ప్రతిపరీక్షలో అతను తెలిపెను . అతను వెంబడించి, నిందితులని తన ఇంటి వద్ద పట్టుకొన్నట్లు , కానీ నిందితుడు పారిపోయెను మరియు ఆ తర్వాత , పోలీసులు అతనిని అరెస్టు చేసినారు . అరుపులు విన్న వెంటనే , ఎల్.డబ్ల్యు-3 తిరుపతి (పి.డబ్ల్యు-1 యొక్క బావ మరిది ) పి.డబ్ల్యు-1 ఇంటికి పరుగెత్తినట్లు

మరియు అతను లేచే సరికి, నిందితుడు తన ఇంటి వెళ్ళే దారిలో ఉన్నాడు.

9. పి.డబ్ల్యు–1 యొక్క మరియొక పొరుగు వ్యక్తియైన పి .శాంత, పి.డబ్ల్యు–4గా పరీక్షింపబడినది. సుమారు మూడు సంవత్సరముల ఆరు నెలల క్రిందట సుమారు రాత్రి 11.00 గంటలకు, పి.డబ్ల్యు–1 యొక్క అరుపులు ఆమె విన్నదని ఆమె చెప్పినది . ఆమె తిరుపతి, పిడబ్ల్యు–2 మరియు 3లతో పాటు ఆమె పి .డబ్ల్యు–1 ఇంటికి పరుగున వెళ్లింది . నిందితుడు తన ఇంట్లోనికి ప్రవేశించినట్లు , ఆమె జాకెట్టు చింపుట ద్వారా ఆమెపై అత్యాచారం చేసినట్లు, మరియు ఆమె అరవగా అతను పారిపోయెనని , పి.డబ్ల్యు–1 విచారణలో ఆమె తెలియచేసేను. నిందితుడు పి .డబ్ల్యు–1 ఇంటి నుండి పారిపోతున్నట్లు , మరియు పి .డబ్ల్యు–1 యొక్క జాకెట్టు చిరిగినట్లు ఆమె కనుగొనెను . తన ప్రతి పరీక్షలో , పి.డబ్ల్యు–1 యొక్క ఇల్లు తనింటి నుండి రెండు లేక మూడు ఇళ్లు తరువాత ఉన్నట్లు ఆమె చెప్పినది . పి.డబ్ల్యు–1 యొక్క బ్లౌస్ ను నిందితుడు చింపుతున్నట్లు అమెచూడ లేదని , పి.డబ్ల్యు–1 ఇంటి నుండి తన ఇంటివైపున్న నిందితుడు తన ఇంటి వైపు పారిపోవడాన్ని చూసినట్లు ఆమె చెప్పినది.

10. నేర వివరాల ఫారం కోసం , పంచ్ సాక్షులుగా పి .డబ్ల్యు–5 మరియు 6లు పరీక్షించబడినారు. ఈ ఇద్దరు సాక్షులు ప్రతికూల సాక్షులుగా మారారు మరియు రెండు సంవత్సరములు క్రిందట కొన్ని కాగితాలపై వారి సంతకాలను పోలీసులు తీసుకున్నట్లుగా చెప్పినారు.

11. ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసిన సుబేదారీ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి.డబ్ల్యు–7 గా పరీక్షించబడినాడు.07–08–2009న తెల్లవారు జామున 2.30 గంటలకు, పి.డబ్ల్యు–1 పోలీసు స్టేషన్ వచ్చి ఫిర్యాదు ఇచ్చినట్లు , అతను చెప్పెను . దాని ఆధారంగా , అతను, ఐపిసి సెక్షన్లు 448, 354 మరియు 506 క్రింద నేరములపై క్రైమ్ నెం.368/2009లో కేసు రిజిస్టరు చేసి , ఎఫ్ఐఆర్ జారీ చేసెను . అతను పి .డబ్ల్యు–1 యొక్క స్టేట్మెంట్ రికార్డు చేసెను , మరుసటి రోజు ఉదయం నేర స్థలాన్ని సందర్శించినట్లు మధ్య వర్తుల సమక్షంలో నేర వివరములను రూపొందించినట్లు చెప్పెను మరియు పి .డబ్ల్యు–2,3,4 మరియు ఎల్ . డబ్ల్యు–3 తిరుపతిలను కూడా పరీక్షించెను మరియు వారి వాంగ్మూలములను రికార్డు చేసెను.

12. కేసును దర్యాప్తు చేసిన , నిందితుని అరెస్టు చేసిన మరియు చార్జిషీటు దాఖలు చేసిన , సుబేదారీ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ పి .డబ్ల్యు-8గా పరీక్షించబడినాడు . అతను నిర్వహించిన దర్యాప్తు గురించి , 10-08-2009న ఉదయం 11.00 గంటలకు తాను నిందితుని అరెస్టు చేసినట్లు అతను పేర్కొనెను మరియు విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించెను మరియు ఆయన , అతన్ని కోర్టులో ప్రవేశ పెట్టెను మరియు దర్యాప్తు తరువాత , చార్జిషీటు దాఖలు చేసెను.

13. పి.డబ్ల్యు-1 యొక్క బావమరిది ఎల్ .డబ్ల్యు-3 తిరుపతి చెప్పబడినది అందువలన అతను పరీక్షింపబడలేదు . తన సాక్ష్యంలో పి .డబ్ల్యు-4, ఎల్.డబ్ల్యు-3 తిరుపతి యొక్క మరణం గురించి చెప్పినది.

14. తన ఏడుపు మరియు అరుపు విని , తన ఇంటికి ఆమె సోదరుడు పి .డబ్ల్యు-3 పరుగున వచ్చిన విషయం పి .డబ్ల్యు-1 చెప్పి యుండలేదని ట్రయల్ కోర్టు గమనించినది మరియు పి .డబ్ల్యు-3 మరియు ఎల్ డబ్ల్యు -3లు పి .డబ్ల్యు-1 ఇంటికి పరుగున వచ్చుట గురించి పి .డబ్ల్యులు-2 మరియు 4లు చెప్పియున్నారు , దీనిని పి .డబ్ల్యులు-1 నుండి 4ల సాక్ష్యం యొక్క వైరుధ్యముగా పరిగణించినది . పి.డబ్ల్యు-1 ఇంటి ముందు నిద్రించిన విషయం మొదటిసారి చెప్పినట్లు ట్రయల్ కోర్టు గుర్తించినది మరియు తరువాత , తన ప్రతి పరీక్షలో , ఇంటి ముందు వాకిలిలో తను నిద్రించినట్లు తన కథనాన్ని మార్చాడు , దానిని కూడా , వైరుధ్యముగా పరిగణించినది . పి.డబ్ల్యు-1 యొక్క పిల్లలను పరీక్షించకపోవడం ప్రాసిక్యూషన్ కేసుకు ప్రమాదకరం మరియు ప్రాసిక్యూషన్ కేసుకు వారిని ప్రత్యక్ష సాక్షులుగా పరిగణించినది . లోపలి నుండి ఇంటి గడియ పెట్టకపోవుట గురించి పి .డబ్ల్యు-1 చెప్పినది కూడా ట్రయల్ కోర్టు గమనించినది, మరియు అందువలన నిందితుడు ఇంటిలోనికి ప్రవేశించ గలిగాడు , మరియు అటువంటి వివరణ సరైనది కాదు నిద్రపోయే ముందు వితంతువైన కారణంగా మరియు చిన్న పిల్లలతో ఉండి , సాధారణ పరిస్థితులు కానందువలన లోపలి నుండి తలుపు గడియ పెట్టుకోవాల్సి ఉన్నదని కూడా ట్రయల్ కోర్టు అభిప్రాయపడినది . ఫిర్యాదు ఇవ్వటంలో , 12 గంటలు మించిన జాప్యం ఉన్నదని కూడా ట్రయల్ కోర్టు గమనించినది . సుబేదారీ పోలీసు స్టేషన్ ఉన్న హనుమకొండ పట్టణం వద్ద సంఘటన జరిగి ఉన్నందున , కనీసం తేదీ .07-08-2009 తెల్లవారు జామున ఫిర్యాదు ఇవ్వటం చాలా సాధ్యమైనదేనని ట్రయల్ కోర్టు

గమనించింది.

15. నేర విచారణ ఫారం లో ఇ .ఎక్స్.పి.5, యొక్క ఇల్లు చూపుటలేదు , కానీ గూగులోత్ బుజ్జి అనువాని ఇల్లు నేరస్థలంగా చూపిస్తున్నది మరియు పి .డబ్ల్యు-1 బుజ్జిగా పిలువబడుననది ప్రాసిక్యూషన్ కేసు కాదని ట్రయల్ కోర్టు సూచించినది . పి.డబ్ల్యు -1 తో సహా ప్రాసిక్యూషన్ ఏ సాక్షి బుజ్జి ఎవరో కాదు పి .డబ్ల్యు-1 అని పేర్కొనలేదు. ఆ విధంగా పి .డబ్ల్యు-1 ఇంట్లో జరిగిన సంఘటన సందేహాస్పదంగా ఉన్నది.

16. సుమారు 2 సంవత్సరములు 7 నెలల క్రిందట , రాత్రి 11.30 గంటలకు సంఘటన జరిగినట్లుగా 20-03-2012న, తన సాక్ష్యములో పి .డబ్ల్యు-1 పేర్కొన్నది. ఎఫ్ఐఆర్ ప్రకారంగా 07-08-2009న 2.30 గంటలకు ఫిర్యాదు చేయబడినది . సంఘటన జరిగిన సమయంలోనే వెంటనే పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయబడుట గురించి సాక్ష్యులు అందరూ కూడా చెప్పారు . పి.డబ్ల్యు-7గా పరీక్షించబడిన హెడ్ కానిస్టేబుల్ కూడా 07-08-2009న తెల్లవారు జామున 2.30 గంటలకు ఫిర్యాది చేయబడినట్లుగా పేర్కొన్నాడు . అందువలన ఫిర్యాదు చేయుటలో ఆలస్యం లేదు . 06-08-2009న అర్ధరాత్రి 11.30లకే సంఘటన జరిగిన వెంటనే పి .డబ్ల్యు-1,ఇతర సాక్షులైన పి .డబ్ల్యు-2 నుండి 4 లతో కలసి పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు ఇచ్చెను . అందువలన, ఫిర్యాదు చేయటంలో ఆలస్యం జరిగిందను ట్రయల్ కోర్టు పరిశీలన సరైనది కాదు, ఎందుకనగా రికార్డులోని మౌఖిక మరియు సాక్ష్య పత్రములకు విరుద్ధముగా ఉంది.

17. ఎఫ్ఐఆర్ కోర్టుకు పంపుటలో కూడా జాప్యమున్నదని ట్రయల్ కోర్టు గమనించినది. కానీ IV అదనపు జూడిషియల్ మేజిస్ట్రేట్ , వరంగల్ 07-08-2009న సాయంత్రం 4.00 గంటలకు అందినది . ఎటువంటి వివరణ లేకుండా ఎఫ్ఐఆర్ పంపుటలో జాప్యమనుట, కూడా ట్రయల్ కోర్టు ద్వారా ప్రాసిక్యూషన్ కేసును ప్రాణాంతకమని కూడా పరిగణించలేదు. కానీ కోర్టుకు ఎఫ్ఐఆర్ పంపుటలో ఆలస్యం ఎందువలన ప్రాణాంతకామో వివరించబడలేదు. పేర్కొనిన ఆలస్యం వలన , నిందితుని తప్పుగా ఇరికించు సూచన ఉంటె తప్ప, ప్రతీ ఆలస్యము ప్రాసిక్యూషన్ కేసుకు ప్రాణాంతకము కాదు . కోర్టుకు ఎఫ్ఐఆర్ పంపుటలో ఆలస్యం గురించి పి.డబ్ల్యు-7 యొక్క ప్రతి పరీక్ష జరుగలేదు. అందువలన, ట్రయల్

కోర్టు యొక్క పరిశీలన సరికాదని పరిగణించబడినది.

18. నేర వివరముల ఫారంలోని పంచ్ – సాక్షులైన పి.డబ్ల్యు 5 మరియు 6 లు ప్రతికూల సాక్షులుగా మారినప్పటికే , హెడ్ కానిస్టేబుల్ తన సాక్ష్యములో మరుసటి రోజు ఉదయం నేరస్థలం సందర్శించి నేర వివరముల ఫారంను రూపొందించినట్టు చెప్పెను. ఇ.ఎక్స్.పి.5 మ్యాప్ లో గూగులోత్ బుజ్జి ఇంటిని చూపినట్లుగా అతను అంగీకరించేను. పి.డబ్ల్యు–1ను గూగులోత్ బుజ్జి అని పిలుస్తారా లేదా అనుటలో ఏమైనా సందేహం ఉన్నదా అని డిఫెన్సు ఏ సందేహం వ్యక్త పర్చలేదు మరియు పి .డబ్ల్యు–1 పై ప్రతీ పరీక్ష చేయబడలేదు . దీనికి సంబంధించే , పి.డబ్ల్యు–1మరియు 3 లు ప్రశ్నించబడినట్లయితే , పి.డబ్ల్యు–1 కూడా బుజ్జిగా పిలవబడతాడా లేదా అని దాని గురించి వివరించి ఉండేవారు లేక దాని గురించి జవాబు ఇచ్చి ఉండేవారు . సంఘటన తన ఇంట్లో జరిగినట్లు పి .డబ్ల్యు–1 చెప్పినప్పుడు, పి.డబ్ల్యు–1 తన ఇంట్లో సంఘటన జరిగినట్లుగా ఆమె సాక్ష్యమును ట్రయల్ కోర్టు సందేహించుటకు కారణము లేదు.

19. ట్రయల్ కోర్టు గమనించిన వైరుధ్యములు కూడా ముఖ్యమైన సాక్ష్యాధారములపై కావు . తన ప్రధమ పరీక్షలో , తాను పి .డబ్ల్యు–1 యొక్క ఇంటి ముందటి షెడ్ (పాక్)లో నింద్రించినట్లు పేర్కొనెను మరియు తన ప్రతీ పరీక్షలో తాను రాత్రి పూట పి.డబ్ల్యు–1 యొక్క ఇంటి ముందు వాకిలిలో నిద్రించినట్లుగా చెప్పెను . పేర్కొన్న ఈ సాక్ష్యంలో ఈ కోర్టు ఎటువంటి వైరుధ్యము కనుగొన లేదు.

20. పి.డబ్ల్యు–3 మరియు ఎల్ . డబ్ల్యు–3 తిరుపతిలు పి .డబ్ల్యు–1 ఇంటికి వెళ్ళటం గురించి పి .డబ్ల్యులు 1 నుండి 4ల యొక్క సాక్ష్యములో వైరుధ్యమున్నదని ట్రయల్ కోర్టు యొక్క పరిశీలన కూడా సరైయనది కాదు . మరియు అది సాక్ష్యాధారములపై కాదు . ఐపిసి సెక్షన్లు 448, 354 మరియు 506 క్రింద ఆరోపించబడిన నేరమును రుజువు చేయుటకు పి.డబ్ల్యు–1 ఇంటికి ఎవరు ముందు ప్రవేశించారనునది ముఖ్యమైన విషయము కాదు . తన అరుపులు మరియు ఏడ్పులు మీదట , తన సోదరుడు మరియు బావ మరిది తన ఇంట్లోని ప్రవేశించిన విషయం చెప్పకపోవటం ముఖ్యమైన లోపము కాదు . నిందితుడు తన ప్రక్కలో పడుకున్నట్లు, మరియు చేయివేసినట్లు మరియు కాలు వేసినట్లు , మరియు తనపై వస్త్రాన్ని చింపినట్లు, మరియు తనపై అత్యాచారం చేసినట్లుగా , బాధితురాలు స్పష్టమైన మాటల్లో

చెప్పియున్నప్పుడు, మరియు పి .డబ్ల్యు–1 ఇంటిలో నుండి నిందితుడు పారిపోతుండగా చూసినట్లుగా పి.డబ్ల్యులు. 2 మరియు 4లైన ఇతర స్వంతత్ర సాక్షులు కూడా ఆమె సాక్ష్యమును బలపరిచినప్పుడు మరియు చిరిగిన పి .డబ్ల్యు–1 యొక్క బ్లౌజును చూసినట్లుగా పి .డబ్ల్యు–1–4 పేర్కొనెను, వారి సాక్ష్యమును నమ్మకపోవటం , నిందితుని నిరపరాధిగా పేర్కొనటం , కొన్ని అసంగతమైన వాస్తవాలలో వైరుధ్యములను ఎత్తి చూపటం చాలా అనుచితమైనది. పి.డబ్ల్యు–1 ఒక వయసులో ఉన్న వితంతువని ఇద్దరు చిన్న పిల్లలతో ఉన్న గిరిజన మహిళయని , గుడిసే లో నివసిస్తూ కూలీ పని చేస్తూ జీవిస్తునదని గురించుటలో ట్రయల్ కోర్టు విఫలమైంది . ఇంటి తలుపును లోపలి నుండి గడియ పెట్టుకొనకపోవడం కారణము చెప్పుకోదగ్గదిగా లేదని ట్రయల్ కోర్టు ఎత్తి చూపెను కానీ , గట్టి తలుపులు , గడియలు లేని గుడిసెలో ఆమె నివసిస్తున్నదను విషయం గమనించుటలో విఫలమైంది.

21. పిల్లలను పరీక్షించకుండుట ప్రాసిక్యూషన్ కేసుకు ప్రమాదకరమైనదని , ట్రయల్ కోర్టు యొక్క పరిశీలన కూడా కారణము కాదు . పిల్లలను కోర్టుకు పిలువ లేమని మరియు, చెప్పబడిన వాస్తవాలను నిరూపించుటకు ఇతర సాక్షులు లేనప్పుడు , చాలా అత్యవసరమైతే తప్ప సాక్షులుగా పేర్కొనలేము . వయోజనులైన సాక్షులు అందుబాటులో ఉండగా, బాధితురాలు, అదే విధంగా పొరుగు వారు , మరియు జరిగిన సంఘటన గురించి మాట్లాడగల ఇతర వ్యక్తులుండగా, సంఘటనను నిరూపించుటకు పిల్లలను పరీక్షించక పోవుట ప్రమాదకరమైనది కాదు అని పరిగణించబడును . బాధితురాలు పి .డబ్ల్యు–1 యొక్క మరియు పి.డబ్ల్యులు–2 నుండి 4ల యొక్క సాక్ష్యములను నమ్మకపోవడానికి సమాధాన పర్చగల కారణములను ట్రయల్ కోర్టు ఇవ్వలేదు.

22. పగటి పూట పాక షాపు వద్ద ఒక సంఘటన జరిగిందని దాని వలన పి.డబ్ల్యు–1 ద్వారా తప్పుడు కేసు పెట్టబడిందని నిందుతుడు బలహీనమైన వాదన తీసుకురావడానికి ప్రయత్నించెను. కానీ, అటువంటి వాదనను నిరూపించుటకు ఏ సాక్ష్యులను ప్రశ్నించుటలో విఫలమైనాడు. ప్రాసిక్యూషన్ సాక్ష్యులు డిఫెన్స్ కధనానికి మద్దతు ఇవ్వలేదు.

23. అందువలన, పి.డబ్ల్యు–1 నుండి 4, 7 మరియు 8ల సాక్ష్యము ఒకదానితో ఇంకొకటి బలపర్చుచున్నప్పటికే ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను సరైన ధృక్పధంలో

పరిగణించకపోవటంలో ట్రయల్ కోర్టు పొరపాటు చేసిందని భావించ పడుతున్నది , కొన్ని అసమానతలపై నిందితుని నిర్ధోషులుగా ప్రకటించారు , అవి ప్రాసిక్యూషన్ కేసుకు ప్రాణాంతకం అస్సలు కాదు . సాక్షులందరి సాక్ష్యములు నమ్మదగినవి , ఆధార పడదగినవి మరియు నమ్ముటకు అర్హమైనవి . వారి సాక్ష్యాలను నమ్మకుండా ఉండటానికి , పి.డబ్ల్యు-1 నుండి 4, నుండి ప్రతి పరీక్షలో ఏమి రాబట్టబడలేదు . అందుకని, ఐపిసి సెక్షన్లు 448, 354 మరియు 506 క్రింద నేరాలను నిందితుని నిర్ధోషిగా ప్రకటన రద్దు చేయుటకు ఇది సముచితమైన కేసని పరిగణించబడినది.

24. పి.డబ్ల్యు-1 యొక్క సాక్ష్యం , ఇతర సాక్ష్యులైన పి .డబ్ల్యులు. 2 నుండి 4 మరియు 7 మరియు 8ల యొక్క సాక్ష్యములతో ధృవికరించబడింనందున , ప్రతివాది-నిందితునిపై, ఐపిసీ సెక్షన్లు 448, 354 మరియు 506 క్రింద ఆరోపించబడిన నేరములకు , ప్రతివాది-నిందితుని పేర్కొన్ననేరాలకు అపరాధిగా ప్రకటించుటకు , మరియు ఆ నేరాలపై శిక్షించుటకు ఇది ఒక అర్హమైన కేసుగా పరిగణించబడినది.

25. ఫలితంగా, ప్రిన్సిపల్ అసిస్టెంటు సెషన్స్ జడ్జి , వరంగల్ ద్వారా 26-07-2012న ఎస్ .సి.నెం.405/2011 ఐపిసి సెక్షన్లు 448,354 మరియు 506 క్రింద నేరాలను ప్రతివాది -నిందితుని, నిరపరాధిగా ప్రకటించబడిన తీర్పును రద్దు చేస్తూ క్రిమినల్ అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది . ప్రతివాది- నిందితుడు చెప్పబడిన నేరాలకు దోషిగా కనుగొనబడినాడు , ఐపిసి సెక్షన్ 448 క్రింద ఒక సంవత్సర కాలంలో కఠిన కారాగార శిక్ష అనుభవించవలెను , రెండు సంవత్సరాల కాలం కఠిన కారాగార శిక్ష మరియు రూ.2000/- జరిమానా చెల్లించవలెను , చెల్లించని ఎడల , ఐపిసి 354 క్రింద మూడు నెలలు సాధారణ కారాగార శిక్ష అనుభవించవలెను . మరియు ఐపిసి సెక్షన్ 506 క్రింద నేరముపై ఒక సంవత్సరకాలం కఠిన కారాగార శిక్ష కూడా అనుభవించవలెను . శిక్షలన్నీ ఏకకాలంలో అమలవుతాయి.

26. ఈ తీర్పు క్రింద అతనిపై విధించిన శిక్ష అనుభవించటానికి , ఈ తీర్పు ప్రతి అందుకున్న 15 రోజులు లోపుగా ప్రతివాది - నిందితుడు సంబంధిత కోర్టులో లొంగిపోవలెను, అట్లు చేయుటలో అతను విఫలమైన , సందర్భంలో, కోర్టు అతనిపై విధించిన

శిక్ష కొరకు అతని పట్టుకొనుటకు చట్ట ప్రకారం చర్యలు తీసుకొనవలెను , అతనిపై విధించిన శిక్ష కొరకు జైలులో ఉంచాలి .ఈ కేసులో ప్రతివాది నిందితుని అదుపు లోనికి తీసుకున్న సమయంలో కస్టడీ కాలం పరిగణించబడుతుంది.

వివిధ పిటిషన్లు పెండింగ్లో ఉంటే వాటిని ముగించడమైనది.

**డా. జి.రాధా రాణి, న్యాయమూర్తి**

**తేదీ: ఫిబ్రవరి 04, 2022**